ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

–సాక్షి నెట్ వర్క్


జెడ్పీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, తదితరులు


నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, తదితరులు


మునుగోడులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పున్న కైలాస్‌నేత తదితరులు


బీజేపీ జిల్లా కార్యాలయంలో..


తిప్పర్తి మండల కేంద్రంలో..


కట్టంగూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


నకిరేకల్ : పూలమాల వేస్తున్న నేతి విద్యాసాగర్, వేముల వీరేశం


చిట్యాలలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


గట్టుప్పల మండల కేంద్రంలో..


కనగల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


నాంపల్లిలో..


నల్లగొండలో నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు


శాలిగౌరారంలో..


మర్రిగూడ : మండల కేంద్రంలో..


కేతేపల్లిలో..


చండూరు మండల పరిషత్ కార్యాలయంలో..


ఎంజీ యూనివర్సిటీలో నివాళులర్పిస్తున్న వీసీ


నల్లగొండలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నెల్లికంటి సత్యం


బెటాలియన్‌లో నివాళులర్పిస్తున్న కమాండెంట్ సాంబయ్య, సిబ్బంది


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నల్లగొండ బార్ అసోసియేషన్ సభ్యులు


నల్లగొండ బస్టాండ్‌లో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాధ, తదితరులు


జిల్లా జైల్‌లో నివాళులర్పిస్తున్న జైల్ సూపరింటెండెంట్


నల్లగొండలోని పెన్షనర్ల భవన్‌లో నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

క్లుప్తంగా

ఉద్యోగ సంఘాల ర్యాలీకి ఎస్టీయూ మద్దతు

రామగిరి(నల్లగొండ) : సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల నుంచి క్లాక్‌టవర్ సెంటర్ వరకు నిర్వహించే ర్యాలీకి స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు ఘనపురం భీమయ్య, ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరరాఘవులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేపు ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

నాంపల్లి : తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్ష ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని పరీక్ష సమయానికి గంట ముందే సెంటర్‌కు చేరుకోవాలని సూచించారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

చిట్యాల : రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ డిమాండ్ చేశారు. ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవ సభలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను బెలిజ మల్లయ్య, మారయ్య ఎగురవేశారు. లడే రాములు, కోనేటి రాములు, మామిడి హన్మంతు, లోడే విష్ణుమూర్తి పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆర్థికసాయం

మర్రిగూడ : లెంకలపల్లి గ్రామానికి చెందిన చాపల రవీందర్ ఆర్థిక ఇబ్బందులతో గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బాధిత కుటుంబానికి రూ.2లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద శుక్రవారం రూ.20వేలను బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ద్వారా అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, సర్పంచ్ పాక నగేష్‌యాదవ్, ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, నందికొండ లింగారెడ్డి, మేతరి శంకర్ పాల్గొన్నారు.

చల్లమల్ల కృష్ణారెడ్డి ఆర్థికసాయం

మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన చాపల రవీందర్ ఆర్థిక ఇబ్బందులతో గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి కాంగ్రెస్ మండల నాయకుల ద్వారా మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు సిరిపంగి శ్రీనివాస్, వావిళ్ల దేవదాసు, పగిళ్ల యాదయ్య, మానుపాటి నర్సింహ, కాటగోని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో తిరుమణి లక్ష్మమ్మ శుక్రవారం మృతి చెందింది. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని రైతుబంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట ప్రభాకర్‌రెడ్డి, కొండల్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

మునుగోడు : మండలంలోని గూడపూర్ గ్రామంలో బీజేపీ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో గల ప్రగ్మ వైద్యుల సహకారంతో గ్రామంలోని గ్రంథాలయంలో గుండె, ఇతర పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో దాదాపు 500 మందికిపైగా పరీక్షలు జరిపి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగ్మ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ కార్తీక్ అయాన్, డాక్టర్ మధులాల్, ఉపసర్పంచ్ దేశిడి శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నాయకులు అక్కెనపల్లి సతీష్, సైదులు, మామిళ్ల శంకర్, పెద్దులు, నాగరాజు, శ్రీశైలం, పవన్, సాగర్, జయరాజు, వేణు, లింగస్వామి, రఘుపాల్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్లలో ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న అర్చకులు

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో గల శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పూలతో అలంకరించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కిషన్‌రావు, అశోక్‌రావు, పూజారి రఘుకుమార్ పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేడ్కర్

నల్లగొండ టౌన్ : సామాజిక వివక్ష ఎదుర్కొని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని స్థానిక మర్రిగూడ బైపాస్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, ఖుష్బూగుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాస్కర్‌టాకీస్ సెంటర్‌లో రంజాన్ పండుగ తరువాత అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా పునఃప్రతిష్ఠించి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేస్తామన్నారు. జెడ్పీటీసీ వంగూరు లక్ష్మయ్య, బొర్ర సుధాకర్, కత్తుల జగన్‌కుమార్, మనిమిద్దే సుమన్, కత్తుల షణ్ముఖకుమార్, పాలడుగు నాగార్జున, గోలి సైదులు, చక్రహరి రామరాజు, బీపంగి యాదయ్య, బొజ్జ వెంకన్న, వైద్యుల సత్యనారాయణ, దుడుకు లక్ష్మీనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, మంత్రవాది శ్రవన్‌కుమార్, వంటెపాక యాదగిరి, అలుగుబెల్లి వేణుగోపాల్‌రెడ్డి, అబ్బగోని రమేష్, అభిమన్యు శ్రీనివాస్, శంకరయ్య, శ్రీనివాస్, రాధిక, అశ్విని, ప్రభావతి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

మర్రిగూడ : మండలంలోని లెంకలపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఐతగోని పాపయ్య, ఏర్పుల యాదయ్య, పల్లె వెంకటయ్య, కృష్ణయ్య, చిన మల్లయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

‘డీసీసీ నియామకాలు చెల్లవు’

మర్రిగూడ : ఇటీవల జిల్లాల్లోని పలు మండలాల్లో ఏర్పాటుచేసిన డీసీసీ నియామకాలు చెల్లవని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్‌నేత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20 తరువాత రాష్ట్ర అధ్యక్షుడి ఆదేశాల మేరకు కమిటీల నియామకం జరుగుతుందని, అప్పటివరకు ఉన్న కమిటీలు అధికారికంగా ఉన్నట్లు కాదన్నారు. కార్యక్రమంలో పానుగోటి విజయరామారావు, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనునాయక్, బండి హన్మంతు, అబ్రహం, ఆంజనేయులు, జగాల్‌రెడ్డి, పల్లె నర్సింహ, మాదగోని శ్రీను, సుధాకర్‌రావు, నర్సింహ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయిస్తాం

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీటీఎస్‌లో వేస్తున్న ప్రధాన రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ, డ్రెయినేజీ పనులు ఏకకాలంలో చేపట్టి పూర్తి చేస్తున్నామని తెలిపారు. పనులు నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ ఈఈ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు నరసింహారెడ్డి, వెంకన్న, అశోక్‌కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తరుగుతో డీలర్లకు తప్పని తిప్పలు

- బస్తాకు 2 నుంచి 10 కేజీల వరకు తరుగు వస్తున్న రేషన్ బియ్యం
- తీవ్రంగా నష్టపోతున్నామంటున్న డీలర్లు

మునుగోడు : పేదల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యంలో తరుగు సమస్య రేషన్ డీలర్లకు తలనొప్పిగా మారింది. ఎంఎల్‌ఎస్ (మండల లెవల్ స్టాక్) పాయింట్ నుంచి సరఫరా చేసే ప్రతి బస్తా 50 కేజీలు ఉండాలి. కానీ.. అందులో కొన్ని బస్తాలు మాత్రమే కచ్చితమైన బరువుతో వస్తుండగా మిగతా వాటిల్లో 2 నుంచి 10 కేజీల వరకు తరుగు వస్తున్నాయి. దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, ఈ సమస్యను పౌర సరఫరాల శాఖ అధికారులకు ఎలా చూపించాలో అర్థం కావడం లేదని మండలంలోని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చండూరు ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి ఇలా..

చండూరులో ఏర్పాటు చేసిన ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి ప్రతినెలా 5వేల క్వింటాళ్ల బియ్యాన్ని మునుగోడు, చండూరు, గట్టుప్పల మండలాలతో పాటు కనగల్ మండలంలోని సగం గ్రామాలు కలిపి మొత్తం 71 దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. అయితే ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి వచ్చిన కొన్ని బస్తాల్లో 2 నుంచి 10 కేజీల వరకు బియ్యం తరుగు వస్తున్నాయని రేషన్ డీలర్లు వాపోతున్నారు. కార్డుదారులకు మాత్రం తాము కిలో తరుగు లేకుండా బియ్యం పంపిణీ చేయాల్సి వస్తుందని చెబుతున్నారు. విజిలెన్స్ అధికారులు, స్థానిక డీటీసీఎస్ అధికారులు దుకాణాలను తనిఖీ చేసినప్పుడు లెక్కల్లో తేడాలు కన్పిస్తున్నాయి. దీంతో అధికారులు తమపై చర్యలు తీసుకుంటున్నారని రేషన్ డీలర్లు గగ్గోలు పెడుతున్నారు.


కేవలం 39 కేజీలు మాత్రమే ఉన్న 50 కేజీల బియ్యం బస్తా

గోదాం ఇన్‌చార్జ్ పర్యవేక్షణ లేకపోవడంతోనే..!

చండూరులోని ఎంఎల్‌ఎస్ గోదాం నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం పంపిణీ చేసేందుకు ఒక డిప్యూటీ తహసీల్దార్‌ను గోదాం ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఆయనతోపాటు అవుట్ సోర్సింగ్‌లో ఒక డాటా ఎంట్రీ ఉద్యోగిని నియమించారు. అయితే గోదాం ఇన్‌చార్జ్ విధులకు అంతంత మాత్రంగా హాజరై బియ్యం సరఫరా బాధ్యతలు మొత్తం డాటా ఎంట్రీ ఆపరేటర్‌కు అప్పగించడంతో బియ్యంలో తరుగు వస్తోందని పలువురు రేషన్ డీలర్లు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బియ్యం బస్తాలో తరుగు రాకుండా కచ్చితంగా 50 కేజీలు ఉండేలా చూసి పంపించాలని రేషన్ డీలర్లు వేడుకుంటున్నారు.

బియ్యం తరుగు వస్తున్నాయి



నాకు ప్రతినెలా 100 క్వింటాళ్ల బియ్యం సరఫరా చేస్తున్నారు. అందులో దాదాపు 10 బస్తాల్లో 2 నుంచి 10 కేజీల వరకు తరుగు వస్తుంది. దీంతో అధికారులు తనిఖీ చేసిన సమయంలో బియ్యంలో తరుగు కనిపిస్తుంది. తరుగు రాకుండా చూడాలని గోదాం సిబ్బందికి ఎన్నిమార్లు చెప్పినా అలానే పంపిస్తున్నారు.

– ఎం.లక్ష్మీనారాయణ, మునుగోడు–3 రేషన్ షాపు డీలర్

బస్తాలకు రంధ్రాలు పడి బియ్యం పోతున్నాయి

హమాలీలు బస్తాలు దింపేటప్పుడు రంధ్రాలు పడి బియ్యం పోతున్నాయి. దానివల్ల కొన్ని బస్తాల్లో తేడా వస్తుంది. వాటికి తోడు మా గోదాంకు పంపించే బస్తాల్లో కొన్ని తరుగు, మరికొన్నింటిలో ఎక్కువగా వస్తున్నాయి. గోదాం ఇన్‌చార్జ్‌గా నేను ప్రతి ఒక్కటి పర్యవేక్షించి సరఫరా చేయిస్తున్నా. విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించడం లేదు.

– రఘునందన్, చండూరు ఎంఎల్‌ఎస్ ఇన్‌చార్జ్

ఎస్‌ఐకి సన్మానం

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న బొడిగె రామకృష్ణకు శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ రామకృష్ణను స్టేషన్‌లోని సిబ్బంది ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ డి. సైదాబాబుకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీఐ శివరాంరెడ్డి, చిట్యాల ఎస్‌ఐ ధర్మా, ఏఎస్‌ఐలు నర్సిరెడ్డి, సర్వాస్‌ఖాన్, హెడ్ కానిస్టేబుళ్లు సురేందర్, రమేష్, నర్సిరెడ్డి, రాము, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

నేటినుంచి వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

శాలిగౌరారం : మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో రామసీలసముద్రం చెరువులో రాతిగుట్టపై 800 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు రోజులపాటు జరుగనున్న ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఉత్సవాల్లో భాగంగా 15న శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం నుంచి ఊరేగింపుగా గుట్టపైకి తీసుకువస్తారు. 10 గంటలకు మహాగణాధిపతిపూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, అంకురారోపణ, దేవతాపూజలు, సాయంత్రం ధ్వజారోహణం, గరుడముద్ద, ఉత్సవ విగ్రహాలకు పంచామృత అభిషేకాలు నిర్వహిస్తారు. 16న ఉదయం 10.30 గంటలకు శ్రీదేవిభూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యకల్యాణోత్సవం, సాయంత్ర 6 గంటలకు ద్వాదశ ప్రదక్షిణ, స్వామివారి ఊరేగింపు, రాత్రి 10 గంటలకు ఏకాంత సేవ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

నార్కట్‌పల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డి గూడెం, నార్కట్‌పల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరు శంకర్, సర్పంచ్‌లు మేడి పుష్పలతశంకర్, దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, పావని శ్రీధర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంకర్, ఏఓ గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

వెలిమినేడులో గ్రామసభ

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు 11 మంది వార్డు సభ్యులు గైర్హాజరు కాగా, ముగ్గురు వార్డు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలపై, గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సర్పంచ్, పంచాయతీ అధికారులను నిలదీశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఎంపీఓ పద్మ, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా సాయికుమార్

మునుగోడు : బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన బోయపల్లి సాయికుమార్‌ను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం ఉత్తర్వులకాపీ అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌గౌడ్, బూడిద మల్లికార్జున్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

చండూరు : హరిహరపుత్ర అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా శుక్రవారం గట్టుప్పల మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంలో అయ్యప్పస్వామికి అభిషేకాలు, పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాపోలు విఘ్నేశ్వర శాస్త్రి గురుస్వామి, గంజి గణేశ్ గురు స్వామి, బోయపల్లి వెంకటేష్ గురు స్వామి, రాజు గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చిట్యాల : పట్టణంలోని శివాలయంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి విగ్రహానికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చందా రవీందర్, గంజి సుధాకర్, పోకల అచ్చాలు, చిట్యాల రవి, దామనూరి రవి, రామకృష్ణ పాల్గొన్నారు.


గట్టుప్పలలో పూజలు చేస్తున్న అయ్యప్ప భక్తులు